**Andhra Jyothi**
**Maytas Properties**
Date: 28-01-2011 | Edition: Bangalore | Page: 16 | Source: Bureau | Clip size (cm): W: 15 H: 6



# 80 శాతం వాటా రూ. 20 లక్షలకా?

## మేటాస్ ప్రాపర్టీస్ బేరంపై కేంద్రానికి సిఎల్‌బి నోటీసు

న్యూఢిల్లీ: ఆర్థిక కుంభకోణంలో చిక్కుకున్న మేటాస్ ప్రాపర్టీస్ పునరుద్ధరించే క్రమంలో ఆ కంపెనీలోని 80 శా తం వాటాను కేవలం 20 లక్షల రూపాయలకు ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌కు కట్టబెట్టడాన్ని సవాలు చేస్తూ ఎస్ఆర్ఎస్ ఒరియన్ ఇన్వెస్ట్‌మెంట్, జెఎం ఫైనాన్షియల్ సర్వీసెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై నాలుగువారాల్లోగా సమాధానం ఇవ్వాల్సిందిగా కంపెనీలా బోర్డు కేంద్ర ప్రభుత్వానికి, ఐఎల్ ఎండ్ ఎఫ్ఎస్‌కు నోటీసులు జారీ చేసింది.

మేటాస్ ప్రాపర్టీస్‌లో తమ కంపెనీ 520 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టిందని, ప్రస్తుతం దాని మార్కెట్ విలువ 1,000 కోట్లకు పైగా ఉంటుందని మార్షియస్‌కు చెందిన ఎస్ఆర్ఎస్ ఒరియన్ తన పిటిషన్‌లో పేర్కొంది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌కు మేటాస్ ప్రాపర్టీస్‌లో 80 శాతం వాటాకు కేవలం 20 లక్షల మాత్రమే చెల్లించటం సమంజసమా అని ప్రశ్నించింది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌కు 80 శాతం వాటాను ఇచ్చే విషయాన్ని కూడా తమకు ముందుగా పేర్కొనలేదని ఎస్ఆర్ ఎస్ తన పిటిషన్‌లో తెలిపింది.

మైటాస్ ప్రాపర్టీస్ పునరుద్ధరణకు ఐఎల్ అండ్ ఎఫ్ ఎస్ 150 కోట్లుపెట్టుబడి పెడుతుందని ప్రభుత్వం పేర్కొందని, ఈ మొత్తంతో పునరుద్ధరణ సాధ్యమేనా అనిప్రశ్నించింది.